క్లుప్తంగా

11న లోక్ అదాలత్

భువనగిరి : ఈ నెల 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి దశరథ రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యోగాపై అవగాహన

భువనగిరి : పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం భువనగిరి ఆర్ట్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ లివింగ్ శిక్షకులు రాఘవన్, అనిల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి నిత్యం ధ్యానంతో పాటు యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో ధ్యానం, యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చింత బాలయ్య, వెంకటయ్య, చెన్న స్వాతిమహేష్, గాదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

బొమ్మలరామారం : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జీవనోపాధి కరువైన రజకులకు వ్యక్తిగత రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిజర్ల భూపాల్, జూపల్లి బాల్‌రాజ్, జంగయ్య, జెల్లా పాపులు, మల్లేష్, రాములు,యాదగిరి, లింగయ్య ,బంగారి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌ను క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌ను క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శానిటైజేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్, సత్యనారాయణ, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక గ్రామాల్లోని జెడ్పీ పాఠశాలల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్, మహేష్, నరేందర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, కార్తీక్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

తుర్కపల్లి : సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి రూ.10కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధూప, దీప నైవేద్యం కింద సాధువులకు ప్రతినెల గౌరవ వేతనం అందించి బంజారా సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు శ్రీహరి నాయక్ జిల్లా నాయకులు శేఖర్ నాయక్ వినోద్ నాయక్ శ్రీకాంత్ నాయక్ అరుణ్ నాయక్ వీరు నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సత్యం, దివీస్ ప్రతినిధులు

చౌటుప్పల్ : మండలంలోని పంతంగి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని గురువారం సర్పంచ్ బాతరాజు సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, సంజీవ, దివీస్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

కాట్రేవులో పశువైద్య శిబిరం

మండల పరిధిలోని కాట్రేవు గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని గురువారం సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచ్ యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్‌లకు వేలం

ఆత్మకూరు(ఎం): మండలం కామునిగూడెం వద్ద స్వాధీనం చేసుకున్న ఇసుక డంప్‌లకు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వేలం నిర్వహించారు. పాడి వనం చంద్రయ్య రూ. 37వేలకు ఇసుక డంప్‌లను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. జయమ్మ, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, డీటీ విజయలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ వనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా విజ్ఞాన భాండాగారం

- శిథిల దశకు చేరిన గ్రంథాలయం
- పెచ్చులూడి పడుతున్న స్లాబు
- తగ్గిన పాఠకుల సంఖ్య
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు



రామన్నపేట గ్రంథాలయం



పెచ్చులూడిన స్లాబ్

రామన్నపేట : ప్రజలకు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయం అధ్వానంగా తయారైంది. ఎంతో మంది యువకుల భవిష్యత్‌కు బాటలు వేసిన మండలం కేంద్రంలోని గ్రంథాలయ భవనం పూర్తిగా శిథిల దశకు చేరింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ పరిధిలోని రామన్నపేట శాఖ గ్రంథాలయం శాశ్వత భవనాన్ని 1988లో నిర్మించారు. భవన నిర్మాణం జరిగి 34 సంవత్సరాలు కావస్తుండడంతో భవనం శిథిలదశకు చేరింది. భవనం పైకప్పు పెచ్చులూడి పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

తగ్గిన పాఠకులు..

శిథిలావస్థకు చేరిన భవనంలో సరైన వసతులు లేకపోవడంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడాల్సిన గ్రంథాలయంలో రీడింగ్‌హాల్‌లో సరైన ఫర్నీచర్, వాష్‌రూం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సాహిత్యంతోపాటు, వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే వేలాది పుస్తకాలు, వివిధ రకాల దిన, వార పత్రికలు అందుబాటులో ఉన్నా పాఠకులకు సరైన రీతిలో సేవలందించలేక పోతోంది. గ్రంథాలయాన్ని ఆధునీకరించి పూర్వ వైభవం తీసుకు రావడానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించాలి



గ్రంథాలయం పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. చాలా సంవత్సరాలుగా ఎ లాంటి మరమ్మతులు చేయలేదు. భవనానికి మరమ్మత్తులు చేయించి, కనీస వసతులు కల్పించాలి. ఎక్కువ సంఖ్యలో పాఠకులు వచ్చేవిధంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి.

–పొల్వంచ హరికిషన్, కవి, సామాజిక కార్యకర్త

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



బ్రాహ్మణపల్లిలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

గుండాల : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లి, సుద్దాల, అనంతారం, బూర్జుబావి గ్రామాల్లో హాథ్ సే హాథ్ యాత్రనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది తప్పా పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. తెలంగాణ వస్తే విద్యార్థుల, నిరుద్యోగుల, రైతుల సమస్యలు తీరుతాయని కలలు కన్న పేదవారికి కన్నీళ్లే మిగిలాయన్నారు. ఇల్లు లేని పేద వారికి రేషన్ కార్డులు, ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు వేలాది కోట్లు సంపాదించుకుని దాచుకుని ఓట్లు కొనేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, రాంరెడ్డి, కొర్న నరేష్, డెన్నిస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాములు, రాజరత్నం, రవికుమార్, పాండరి, అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధాన్ని జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈనెల 13న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ రహదారి దిగ్బంధాన్ని జయప్రదం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో గురువారం ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శివ, కార్తీక్, చంద్రస్వామి, రాజు, లింగస్వామి, నరేష్, యాద య్య, గణేష్, వెంకటేష్, మహేష్, రవి, చిన్ననరేష్ పాల్గొన్నారు.

చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

మోత్కూరు : చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయకుండా ఆయా సంఘాల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పొలడుగు గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటంతో సాధించుకున్న చేనేత సహకార వ్యవస్థను నేటి ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. చేనేత సహకార సంఘాల పదవి కాలం ముగిసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం వెనకాడుతుందని చెప్పారు. ప్రభుత్వం చేనేత సంఘాలకు ఇచ్చిన క్యాష్ క్రెడిట్ అప్పు, బ్యాంకు వడ్డీలతో అప్పులు పెరిగి సంఘాలకు భారంగా మారాయని, సంఘాలలో నేయించబడిన వస్త్రాలను కొనుగోలు చేయవలసిన టెస్కో సంస్థ నామ మాత్రంగా మిగిలిందని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు, విధులు కేటాయించకుండా కేవలం చైర్మన్‌ను మాత్రమే నియమించిందన్నారు. సమావేశంలో చేనేత సంఘం నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల వెంకటయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల గణేష్, శాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహా రెడ్డి

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమ మండల కో ఆర్డినేటర్ చిట్టెడి నర్సింహా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేల్లి సుధాకర్, బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, సీలోజు శ్రీరాములు, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, బందారపు రాములు, మారోజు అనిల్ కుమార్ ,వెలిమినేటి వెంకటేష్ పలువురు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠరథం ప్రారంభం



వైకుంఠరథాన్ని ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : పట్టణంలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగపురి నర్సింహ తన తల్లిదండ్రులు ఎల్లయ్య – మైసమ్మ జ్ఞాపకార్థం రూ.8లక్షలతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు అరుణ రాజేష్, బూడిద సురేందర్, సీస విజయలక్ష్మీ కృష్ణగౌడ్, ముక్కెర్ల మల్లేష్, దండబోయిన అనిల్‌యాదవ్, ఆవుల మమత సాయి, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, మిట్ట వెంకటయ్యగౌడ్, శిఖ శ్రీనివాస్, పురుషోత్తం, కసావు శ్రీనివాస్‌గౌడ్, ఆకుల చంద్రమౌళి, బూడిద అయిలయ్య తదితరులున్నారు.

పరీక్షలపై భయాన్ని పోగొట్టేందుకే టాలెంట్ టెస్ట్

మోత్కూరు : విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతో ఈ నెల 12న మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మోత్కూరులో టాలెంట్ టెస్టుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోత్కూరు మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, నాయకులు సతీష్, సైదులు, మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12న టాలెంట్ టెస్టు

భువనగిరిటౌన్ : ఈ నెల 12న పట్టణ కేంద్రంలోని మదర్‌థెరిస్సా పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, కార్యదర్శి చింతల శివ తెలిపారు. గురువారం టాలెంట్ టెస్టుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సాయి, రమణ, అజయ్, శివ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం పుడమి సాహితీ వేదిక జాతీయ ఉపాధ్యక్షురాలు వరకాంతం మమతా రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిని జ్యోతి,సువర్ణ కుమారి, గర్భిణులు వేముల ఉమారాణి, పవిత్ర, అనిత, శ్రీవల్లి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర సంఘం నాయకుల అరెస్టు

తుర్కపల్లి: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన స్థానిక వడ్డెర సంఘం నాయకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో వడ్డెర సంఘం జిల్లా నాయకుడు భిక్షపతి మహేందర్, జహంగీర్, నర్సింహులు, కృష్ణ, లక్ష్మయ్య, అంజయ్య, ప్రసాద్, విజయ్, కనకయ్య, భిక్షపతి పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో వడ్డెర సంఘం నాయకులు

పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి



భువనగిరి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు



ఆత్మకూరు(ఎం) : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



బొమ్మలరామారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి : రూ.లక్షలోపు ఉన్న పంట రుణాలను ప్రభుత్వం ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ మాట్లాడుతూ.. పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పత్తికి క్వింటాకు రూ. 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు పత్తిని విక్రయించి రైతులు నష్టపోతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ కొప్పుల వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అఖిలాష్, ఉడుత రాఘవులు, పుట్ట రమేష్, మల్లేశం, పెంటయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశం, నర్సయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పత్తికి మద్దతు ధర ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత రామలింగం, ఎస్‌ఏ.రెహ్మాన్, రొండి నర్సింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీళ్ల భిక్షపతి, దాసరి యాదయ్య, గుండెబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం): తెలంగాణ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ ఇవ్వాలని, రైతులు పండించి పంటను దళారుల చేతికి పోకముందు ఎఫ్‌సీఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. రూ. 1లక్ష వరకు రుణమాఫీని ఏకకాలంలో చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బునాదిగాని కాల్వను పూర్తి చేయాలన్నారు. రైతులకు పంటల బీమాను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ జయమ్మకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుసుమని హరిశ్చంద్ర, యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్‌రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, మారుపాక వెంకటేశం పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలని వినతి

అడ్డగూడూరు : మిర్చి, పత్తి పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ దశరథనాయక్‌కు వినతి పత్రం అదజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెడిపెల్లి రవీందర్, సీపీఐ మండల కార్యదర్శి చేడే భిక్షమయ్య, బొడ్డుగూడెం గ్రామ శాఖ కార్యదర్శి సొలిపురం నాగిరెడ్డి, వెంకట్రాములు, శ్రీకాంత్, రైతులు సుదర్శన్‌రెడ్డి, సోమయ్య, పాండు, లింగయ్య, ఎల్లయ్య, మారయ్య, ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రూ.లక్షలోపు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. రాష్ట్ర రైతు సంఘం పిలువు మేరకు గురువారం తహసీల్దార్ పద్మ సుందరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ,దీరావత్ విట్టల్ నాయక్,వల్లపు రామకృష్ణ, ఉడుత మైసయ్య గౌడ్,అమృత,ఆనంద్, రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : ఒకే దఫాలో రూ.లక్ష రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, గాదెగాని మాణిక్యం, శ్రీను తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కండువా కప్పుతున్న కంచర్ల రామకృష్ణా రెడ్డి

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గనగాని రాములు, గనగాని సాయిలు, కొత్తోజు ఆంజనేయులుతో తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దత్తప్పగూడెం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎలుగు సోమయ్య, రైతు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు అష్రఫ్ జాని, నాయకులు కోల బక్కయ్య, ముక్కెర్ల ప్రవీణ్, కొంపెల్లి రవి, ప్రసాద్, బొడిగె రవి, ముక్కెర్ల మత్స్యగిరి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఫస్టియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కోట విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. అనంతరం చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు



విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించనున్న ఆంజనేయ స్వామి, గణపతి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించగా మహిళలు జలబిందేలతో విగ్రహాలకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాతలు తాడూరు పద్మజ, లక్ష్మారెడ్డి, పురోహితులు మోత్కూరు ప్రదీప్‌శర్మ, సందీప్ శర్మ, మణిశర్మ, సంతోష్ శర్మ, సుధీర్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, యశ్వంత్‌చారి, శ్రీధర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అనంతరెడ్డి, మధు, రాములు, గోవర్ధన్ రెడ్డి, పరశురాములు, కృష్ణారెడ్డి, లింగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి కోరారు. గురువారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, మండల వైద్యాధికారి హేమంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్ గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సిర్పంగి స్వాతి వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల రాంచంద్రం, మండల వైద్యాధికారి యాదగిరి, వార్డుసభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని తిర్మలపూర్ గ్రామంలోని బీసీ కాలనీలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ నాంసాని సత్యానారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశం, వార్డు సభ్యులు తోకల మల్లేశ్, నాయకులు వంగరామకృష్ణా రెడ్డి, వెంకటేశ్, నారాయణరెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఆనందపు ఏడుకొండలు ఇటీవల మృతి చెందాడు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1994–95బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.1.50లక్షలను అందజేశారు. మృతుడి పిల్లల చదువుల కోసం నన్నూరి శ్రీనివాస్‌రెడ్డి ప్రతి సంవత్సరం రూ.50వేలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, తిరుమలేష్, జగన్మోహన్, పురుషోత్తంరెడ్డి, అశోక్, మోటె రమేష్, నర్సింహాచారి, సురేందర్, వెంకటేష్, పెండెం నర్సింహ, శ్రీనివాస్, గురువయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన కావటి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఎంపీటీసీ కొర్న నరేష్ గురువారం మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రమోద్, ఆంజనేయులు, మల్లేష్, ఉదయ్ గౌడ్, సోమిరెడ్డి, బాలమల్లు, శ్రీను పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో జడిగే బాలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, సత్యరాములు, విష్ణు చారి, జడిగే భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి జానకీపురం, గట్టుసిగారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, విద్యాసాగర్ , జహంగీర్, అయోధ్య, సత్తయ్య పాల్గొన్నారు.

శివస్వాముల మహాపడి పూజ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలో ప్రాచీన శ్రీరామలింగేశ్వర దేవాలయంలో శివస్వాములు గురువారం మహా పడి పూజ వైభవంగా నిర్వహించారు. శివలింగానికి జల, పాలాభిషేకం నిర్వహించారు అంతకు ముందు గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో పరమహంస సిద్ధయోగి భావనందా స్వామిజీ, అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం పీఠాధిపతి శంకరనంద స్వామిజీలు తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన కరపత్రాన్ని అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సునీత ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, నరేష్, జాల కమలాకర్, కన్నెబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి

భువనగిరి : విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి, విలేజ్ పోలీస్ అధికారి జనార్దన్, వైద్యాధికారి యామిని, సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్ జానకి, సువర్ణ, కస్తూరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథరెడ్డి, బాబురావు, ఎదునూరి మల్లేశం, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వం

మోత్కూరు : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం నుంచి నిర్వహించనున్న బీజేపీ కార్నర్ సమావేశాల్లో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యాని చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, సాయిబాబా, నాగార్జున్‌రెడ్డి, పోచం సోమయ్య, సుధాకర్‌రెడ్డి, సతీష్, వెంకన్న, నోముల వెంకన్న, బయ్యాని రాజు, అంజయ్య, మధుసూదన్, మనోహర్, రాము యాదవ్, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

రామన్నపేట : హైదరాబాద్ సుందరయ్య భవన్‌లో ఈనెల 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని ఆ ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కే చాంద్ కోరారు. గురువారం సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారుకార్యక్రమంలో అశోక్, యాదయ్య , సాయిబాబా, సునీల్, నర్సింహ, బా ల య్య, షేక్ లతీఫ్, యాకుబ్, బాలయ్య పాల్గొన్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో డ్రెయినేజీ లు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం పలు వార్డుల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, కానుగంటి రాంచందర్, బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, కానుగంటి రాంబాయ్ పాల్గొన్నారు.